# వాయిదా

రచన: శ్రీ కె. సూర్యప్రకాశశర్మ

న్నాను చాలకాలంగా ఏదో వ్రాయులనివుంది కాని భావాలున్న మనసు బాగోలేక, మనసున్నప్పుడు భావాలు రాక రోజు రోజు నాలో భావాలను వాయిదా వేసుకుంటూ వస్తున్నాను.

ఓ రోజు మండిన ఎండలో ఆఫీస్ నుండి వస్తున్నప్పుడు శ్రీశ్రీ కవితా జ్ఞాపకాలు మదినిండా మెరిశాయి ఇంటికి చేరుకున్నాను. శ్రీమతి పెట్టే భోజనం అంతేవరకు ఎండకు ఎండి చెమటకు తడిసిన శరీరం నిద్రాదేవతకు బానిసైపోయింది.

హాయిగా నిద్రపోయాను. నాలో కోరికను చంపుకున్నాను.

మర్నాడు మరలా రచయితను కావాలనే తపన పుట్టుకు వచ్చింది. పట్టు వదలని విక్రమార్కునిగా ప్రవర్తించాలనే ఉద్దేశంతో ఈ రోజు రాత్రి తప్పని సరిగా కథ రాయాలని నిర్ణయించుకున్నాను.

పని వత్తిడి ఎక్కువ వలన ఇంటికి చేరుకునే సరికే రాత్రి ఎనిమిదైంది.

అది మధుమాసపు రోజు, పండు వెన్నెల జగమంతా వెండి జలతారు పరచినట్లు మధురానుభూతిని కల్గిస్తుంది.

నిండు చంద్రుని ముఖం నాలో ఉత్సాహాన్ని తట్టిలేపుతుంది. కథలో కథానాయికి ముఖాన్ని గుర్తుచేస్తుంది. కగితాలను కలాన్ని పట్టుకొని డాబాపై ఏకాంతప్రదేశాన్ని చేరుకున్నాను.

భోజనం చేయకుండా నాలో ఉత్సాహాన్ని ఉరుకున్న శ్రీమతి చూసి ఆరోజు స్పెషల్‌తో డాబాపైకే వచ్చింది.

“ఏమండి! ఏమిటి ఈ రోజు చాల శ్రద్ధతో కలాన్ని తిప్పుతున్నారు. మన పెళ్లిరోజు గుర్తు తెచ్చుకొని కథ రాస్తున్నారా ?” అడిగింది.

“మరచిపోయాను. ఈ రోజు మన పెళ్లిరోజే గదా! మల్లెపువ్వులు కొందామని వెళ్లాను కాని నువ్వే మల్లెపువ్వవని గుర్తువచ్చి ఆగిపోయాను” కాగింతపై కలాన్ని కదపక మాటల్లో దిగిపోయాను.

“మీ పొగడ్తలు సరిగాని ముందు ఈ స్పెషల్ తినండి. నేను మిగతా ఏర్పాట్లు చేసుకుంటూ వస్తాను. ఈ రోజు డాబాపై మన జాగరణ” అడిగింది.

“అవును” అంటూ హఠాత్తుగా నా నోట మాట వచ్చింది.

అనుకున్న తడవే శ్రీమతి పాలగ్లాసుతో తెల్లని చీరకట్టుకొని మల్లెపువ్వులతో నా దగ్గరకు వచ్చింది.

నా ఆకలి అప్పటికే ఆరోజు స్పెషల్‌ని కాలీ చేసింది. “ఈ మల్లెలు ఎక్కడివి ?” ఆశ్చర్యంగా అడిగాను.

“పెళ్లిరోజు మీకు గుర్తుండదు కారణం మీరు మగవారు కదా! అదే ఆడదానికి పరమార్థం ఆరోజుని ప్రతిక్షణం గుర్తు తెచ్చుకొని మనసును సంతృప్తి పరచుకుంటుంది. అందుకే మల్లెపువ్వులు కొని సిద్ధం చేశాను” అంది నా శ్రీమతి.

మల్లెల వాసన నా సాహిత్య సేవను వాయిదా వేసింది.

కాని “ఈ కవి సాహితోదయానికి రవి అవుతాడా ?” అని నా మనస్సు ఎంతో బాధగా నిట్టూర్చుంది. మనిషిని మాత్రం మల్లెలకు బానిసైపోయాను.

జీతాలు రాక జీవితాలు సుఖం లేక కాల చక్రం ముందడుగు వేసింది. మా శ్రీమతిగారు

నాకు కానుక సమర్పించాలని ఉద్దేశంతో నెల తప్పింది.

రోజు డాక్టర్లు మందులు పరిపాటై నా కవి తాశక్తిని తలవంచేటట్టు చేశాయి.

ఓ చల్లని వేళ విశ్రాంతిని కల్పించుకొని కలాన్ని చేతపట్టాను. నాలో భావావేశం పొంగి పొరలి కలాన్ని కాగితంపై నడిపించింది ఇంతలో ...

లేదూడ గొంతులతో కోయిల కంఠంతో "అక్కా! బావా!" అంటూ అందాల భంగిమ అదే రవివర్మ అపురూపచిత్ర కల్పన అనుకొనే నా మరదలు ఆగమనము.

నా సాహిత్య సేవకు వాయిదా చక్కని కబుర్లు, వింతలు విశేషాలు నా మరదలు చనువు కారణంగా మిగిలాయి.

నాలుగు రోజులు గడిచాయి

విక్రమార్కుడిలా నాలో పట్టుదల పెరిగింది. ఎలాగైనా రచయితగా మారాలి. నాఉద్దేశాన్ని పాఠకులకు తెలియజేయాలని కలాన్ని తీసి అసంతృప్తిగా వున్న కథను ఓ రెండులైన్లు రాశాను.

అంతే ...

మా శ్రీమతిగారికి పురిటి నొప్పులు ప్రారంభ మయ్యాయి.

సృష్టిలో దేవతలు దేవుళ్ళన్నీ నా శ్రీమతిని ఈ విషమ పరిస్థితి చక్కగా సులువుగా తీర్చిదిద్దమని మనసులో ప్రార్థించాను.

హాస్పిటల్‌కి తీసుకువెళ్లాను నా శ్రీమతిని. లేడిడాక్టరు టెస్ట్ చేసి "ఇట్ ఈస్ వెరీ కాంప్లికేటడ్ కేస్" అంది

"ప్లీజ్ పికప్ ఇట్" ఆందోళనగా అన్నాను.

"ఎస్!" అంది లేడి డాక్టర్

ఆపరేషన్ చార్టు మీద సంతకం చేశాను.

మరో అరగంటకు

నర్సు తియ్యని గొంతుతో "మీకు ఇద్దరు అమ్మాయిలు" చెప్పింది.

అప్పటికే నా గుండె పై కుంపటి నిలిచింది.

పెళ్లిళ్లు పేరంటాళ్లు చదువులు, అల్లుళ్ళ అలకలు ఇప్పటికి కూడా కాలాన్ని మింగేస్తున్నాయి.

ఇప్పటికే ఆ కథను నేను అసంతృప్తిగా మిగిల్చాను కాలం కల్సివస్తుందా అని ఆశగా చూస్తున్నాను మరి ఎప్పటికో...




కాపలెను

చిరకాలముగా మేము తయారుచేస్తూన్న ఆర్టు, సిల్కు జమకాళాలు, నూలు జమకాళాలు, కలర్ బెడ్‌షీట్స్ వగైరాలకు ఆర్డరు బుక్ చేయుటకు మంచి అనుభవస్తులైన వారినుండి కమిషన్ పద్ధతిపైన దరఖాస్తులు కోరబడుచున్నాము.

............................ : వివరములకు : ............................

Phone : 731 P. B. No. 61

**Kumareshan Textiles**

PALANI ANDAVAR KOIL ST., BHAVANI—638 301.